# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
ఆదివారం
25-02-2024
వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## సెప్టెంబరు నాటికి 2యూనిట్లు సిద్ధం



వివరాలు 02లో..

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి..

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..

2లో..



## మేడారం మహా జాతర విజయవంతం

- నేటివరకు భక్తులు వస్తూనే ఉంటారు..
- అధికారులు కూడా ఇక్కడే ఉంటారు
- తక్కువ సమయంలో విజయవంతం చేశాం
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క

2






## ధరణి దరఖాస్తులు పరిష్కరించండి

- మార్చిలో తహసీల్దార్ ఆఫీసుల్లో హెల్ప్ డెస్క్‌లు
- 2.45 లక్షలపైగా పెండింగ్ దరఖాస్తుల పరిశీలన
- అప్రూవ్, రిజెక్ట్ చేసినా రిపోర్టులు తప్పనిసరి
- ధరణి కమిటీ సూచనతో పరిష్కారానికి మార్గాలు
- తుది నివేదిక ప్రకారం చట్టసవరణ లేదా కొత్తచట్టం..
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

> ఎలాంటి వివాదాలు, చిక్కులు లేకుండా భూ రికార్డులను నిర్వహించాలి. అందుకు అవసరమైన పరిష్కారాలను అన్వేషించాలి. ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలి. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లో సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి.
>
> – సీఎం రేవంత్

**హైదరాబాద్, కెరటం న్యూస్–ఫిబ్రవరి 24:**

'ధరణి'పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 2.45లక్షల దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధరణిపై ఏర్పాటైన కమిటీ చేసిన సూచనలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందించాలని, రైతులు మిగతా 2లో..



## టీడీపీ, జనసేన తొలి జాబితా విడుదల

### 94టీడీపీ, 24జనసేన అభ్యర్థులకు చోటు

- జనసేనకు 3 లోక్‌సభ స్థానాల కేటాయింపు..
- యువత, మహిళలకు పెద్దపీట వేసిన టీడీపీ..

**అమరావతి, కెరటం న్యూస్–ఫిబ్రవరి24:**

**తెలుగుదేశం, జనసేన** పార్టీల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతగా 94 చోట్ల పోటీ చేసే తెదేపా అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడించారు. పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెదేపా అధినేత చంద్ర మిగతా 2లో..



## ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

- వీఐపీల డ్రైవర్లకు ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహిస్తాం..
- మంత్రి పొన్నం కీలక ప్రకటన

2



## టీఎస్పీఎస్సీ గ్రూప్-1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

2



## వనంలోకి సమ్మక్క..

- తిరిగి అడవికి చేరిన వన దేవత.. కన్నెపల్లికి సారలమ్మ
- నిత్యపూజ స్థలాలకు పగిడిద్దరాజు, గోవిందరాజులు..
- ఉద్విగ్నంగా సాగిన చివరి ఘట్టం..
- ముగిసిన మేడారం మహాజాతర..
- బుధవారం తిరుగువారం పండుగ

2

## ఖమ్మం కాంగ్రెస్‌లో జోష్..

### గులాబీ పార్టీలో నైరాశ్యం..!




**ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి, కెరటం న్యూస్:**

**ఖమ్మం జిల్లా కారు పార్టీలో నైరాశ్యం** అలుముకుంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను నేతలు ఇంకా జీర్ణించుకోలేక పోతున్న పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ముంగిటికొచ్చిన లోక్ సభ ఎన్నికలపై అంతగా కసరత్తు చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ ఫలితంగా జెండా మోసే కార్యకర్తల్లో నిస్తేజం కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికలపై జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఇంకా దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు. అటు ఖమ్మంలో, ఇటు మహబూబాబాద్ లోనూ గులాబీ పార్టీ పెద్దగా ఫోకస్ పెట్టినట్లు లేకపోవడంతో కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి నుంచి ఆ పార్టీ నాయకత్వం బయటకొచ్చినట్లు లేదు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే రానున్న లోక్‌సభ మిగతా 2లో..




# ధరణి దరఖాస్తులు పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి..)

ఇబ్బందిపడకుండా దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేశారు. తహసీల్దార్ కార్యాలయాల స్థాయిలో మార్చి తొలి వారంలోనే దరఖాస్తుల పరిష్కారానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం సీఎం రేవంత్ రాష్ట్ర సచివాలయంలో ధరణి పోర్టల్‌పై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్‌కుమార్, రేమండ్ పీటర్, నవీన్ మిట్టల్, మధుసూదన్, రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎంఆర్వో ప్రాజెక్టు డైరెక్టర్ వి.లచ్చిరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణి కమిటీ ప్రాథమిక నివేదికను అందజేయగా.. కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్ ఆ వివరాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో 2020లో అమల్లోకి వచ్చిన కొత్త ఆర్‌వోఆర్ చట్టంలోనే లోపాలున్నాయని, ఆ చట్టమే అన్ని అనర్థాలకు మూలమని ధరణి కమిటీ సభ్యులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళనతో చిక్కులు వచ్చాయని, ఆ రికార్డులనే ప్రామాణికంగా తీసుకోవడంతో భూసమస్యలు, భూరికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని వివరించారు. లక్షలాదిగా సమస్యలు పేరుకుపోయాయని, రికార్డుల్లో చిన్న అక్షర దోషమున్నా సవరించుకునేందుకు జిల్లా కలెక్టర్ వరకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో 35 మాడ్యూల్స్ ఉన్నా.. ఎలాంటి సమస్యకు ఏ మాడ్యూల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేక రైతులు ఇబ్బందిపడుతున్నారని సీఎంకు వివరించారు. ఇప్పటికే లక్షలాది మంది రైతులు పెట్టుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని.. దరఖాస్తు చేసుకున్న ప్రతిసారీ వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి రావడం రైతులకు భారంగా మారిందని తెలిపారు. ప్రస్తుత ధరణి పోర్టల్‌ను రైతులకు ఇబ్బంది లేకుండా మార్చాలంటే.. కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని సవరించాలని, లేదా మరో కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిందేనని స్పష్టం చేశారు. కాగా.. రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో.. నిషేధిత జాబితాలోని భూముల క్రయవిక్రయ లావాదేవీలు జరగడం, ఈ రికార్డుల ఆధారంగా రైతుబంధు జమచేయడంతో జరిగిన కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అంశాలపైనా సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. వీలును బట్టి కొత్త ఆర్‌వోఆర్ చట్టానికి సవరణలు చేద్దామని.. లేదంటే మరో కొత్త చట్టం తీసుకువచ్చే అం శాన్ని పరిశీలిద్దామని సమీక్షలో సీఎం రేవంత్ చెప్పారు. ధరణి కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగానే భూముల సమస్యలపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పుడున్న సమస్యల పరిష్కారం కోసం తీసుకునే నిర్ణయాలతో.. భవిష్యత్తులో కొత్త సమస్యలు రాకూడదన్నారు. ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా దోషరహితంగా భూరికార్డులు తయారుచేసేలా చర్యలు తీసుకుందామన్నారు. ఇందుకోసం లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఇదే సమయంలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్య తలను ఎవరికి అప్పగించాలన్న అంశంపైనా చర్చ జరిగింది. ప్రస్తుతం పోర్టల్‌ను నిర్వహి స్తున్న ప్రైవేటు ఏజెన్సీ కాలపరిమితి కూడా ముగుస్తున్న నేపథ్యంలో.. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) లేదా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)కు అప్పగించే విషయాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశిం చినట్టు సమాచారం. ధరణి పార్ట్‌-బీలో చేర్చిన 13.5 లక్షల ఎకరాల భూముల విషయంపైనా సమీక్షలో చర్చిం చారు. ఈ భూముల సమస్యను పరిష్కరించేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.

# టీడీపీ, జనసేన తొలిజాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

బాబు నాయుడు కుప్పం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తుండగా, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి బరిలో నిలబడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి విడుదల చేససిన తొలి విడత అభ్యర్థుల జాబితాలో చాలా విశేషాలు ఉన్నాయంటున్నాయి ఆపార్టీ వర్గాలు. ఇందులో టీడీపీ 94 మందికి ఈ లిస్ట్‌లో చోటు కల్పించగా... 24 స్థానాల్లో పోటీ చేయబోతున్న జనసేన కేవలం ఐదుగురు పేర్లు మాత్రమే వెల్లడించింది. మిగతా వారి వివరాలు త్వరాలనే చెబుతామంటున్నారు పవన్ కల్యాణ్.. 94 మందితో కూడిన టీడీపీ మొదటి జాబితా పరిశీలిస్తే జాగ్రత్తగా జాబితా విడుదల చేసినట్టు చెబుతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు, గతంలో హామీ ఇచ్చినట్టు యువతకు కూడాచోటు కల్పించారు. మహిళలకు తగిన స్థాయిలో స్థానం ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన జాబితాలోని 94 మందిలో 23 మంది కొత్తవారికి పోటీ చేసే అవకాశం కల్పించింది. చాలా వేదికలపై యువతు చోటు కల్పిస్తామని చంద్రబాబుతోపాటు లోకేష్ కూడా చెప్పారు. ఈసారి రాజకీయం మనదేనంటూ యువతను ప్రోత్సహించారు. అన్నట్టుగానే ప్రస్తుతం విడుల చేసిన జాబితాలో 23 మందికి స్థానం కల్పించారు. ఈ జాబితాలో 25 నుంచి 35 ఏళ్లు ఉన్న వాళ్లు ఇద్దరు ఉన్నారు. 36 నుంచి 45 మధ్య వయసు కలిపిన నేతలు 22 మంది ఉన్నారు. 46 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న వాళ్లు 55 మందికి చోటు దొరికింది. 60 ఏళ్లకు పైబడిన వాళ్ల సంఖ్య 20గా ఉంది. మొదటి జాబితాలో ప్రకటించిన లిస్ట్‌లో 13 మంది మహిళలకు చోటు దక్కింది. ఈ జాబితాలో పీజీలు చదివిన వారు 28 మంది ఉంటే... డిగ్రీ చదివిన వాళ్లు 50 మంది ఉన్నారు. డాక్టర్లు ముగ్గరు, పీహెచ్‌డీలు చేసిన వాళ్లు ఇద్దరు. ఒకరు ఐఏఎస్ ఆఫీసర్ ఉన్నారు. ఈ జాబితా తయారీలో చాలా అధునాతనమైన పద్దతులను ఉపయోగించి అభ్యర్థులను ఎంపిక చేశామంటున్నారు చంద్రబాబు. కోటీ 3 లక్షల 33 వేల మందికిపైగా ప్రజల అభిప్రాయాలు తీసుకొని అభ్యర్థుల వడపోత జరిగిందన్నారు.

**జనసేన అభ్యర్థుల జాబితా..**

- నెల్లిమర్ల–లోకం మాధవి
- అనకాపల్లి–కొణతాల రామకృష్ణ
- రాజానగరం–బత్తుల బలరామకృష్ణ
- కాకినాడ రూరల్–పంతం నానాజీ
- తెనాలి–నాదెండ్ల మనోహర్

**తెదేపా అభ్యర్థుల జాబితా..**

- ఇచ్ఛాపురం– బెందాళం అశోక్
- టెక్కలి–అచ్చెన్నాయుడు
- ఆమదాలవలస–కూన రవికుమార్
- రాజాం–కోండ్రు మురళి
- కురుపాం – తొయ్యక జగదీశ్వరి
- పార్వతీపురం – విజయ్ బోనెల
- సాలూరు – గుమ్మడి సంధ్యారాణి
- బొబ్బిలి–ఆర్‌ఎస్‌వీకేకే రంగారావు (బేబి నాయన)
- గజపతినగరం – కొండపల్లి శ్రీనివాస్
- విజయనగరం – అదితి గజపతిరాజు
- విశాఖ ఈస్ట్ – వెలగపూడి రామకృష్ణబాబు
- విశాఖ వెస్ట్ – పీజీవీఆర్ నాయుడు
- అరకు – సియ్యారి దొన్ను దొర
- పాయకరావుపేట – వంగలపూడి అనిత
- నర్సీపట్నం – చింతకాయల అయ్యన్నపాత్రుడు
- తుని–యనమల దివ్య
- పెద్దాపురం – నిమ్మకాయల చినరాజప్ప
- అనపర్తి – నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి
- ముమ్మిడివరం – దాట్ల సుబ్బరాజు
- పి.గన్నవరం – రాజేశ్ కుమార్
- కొత్తపేట – బండారు సత్యానంద రావు
- మండపేట – జోగేశ్వరరావు
- రాజమండ్రి సిటీ – ఆదిరెడ్డి వాసు
- జగ్గంపేట – జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)
- ఆచంట – పితాని సత్యనారాయణ
- పాలకొల్లు – నిమ్మల రామానాయుడు
- ఉండి – మంతెన రామరాజు
- తణుకు – అరిమిల్లి రాధాకృష్ణ
- ఏలూరు – బడేటి రాధాకృష్ణ
- చింతలపూడి – సొంగ రోషన్
- తిరువూరు – కొలికపూడి శ్రీనివాస్
- నూజివీడు – కొలుసు పార్థసారథి
- గన్నవరం – యార్లగడ్డ వెంకట్రావు
- గుడివాడ – వెనిగండ్ల రాము
- పెడన – కాగిత కృష్ణ ప్రసాద్
- మచిలీపట్నం – కొల్లు రవీంద్ర
- పామర్రు – వర్ల కుమార రాజ
- విజయవాడ సెంట్రల్ – బోండ ఉమ
- విజయవాడ ఈస్ట్ – గద్దె రామ్మోహన రావు
- నందిగామ – తంగిరాల సౌమ్య
- జగ్గయ్యపేట–శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
- తాడికొండ – తెనాలి శ్రవణ్ కుమార్
- మంగళగిరి – నారా లోకేశ్
- పొన్నూరు – ధూళిపాళ్ల నరేంద్ర
- వేమూరు(ఎస్సీ) – నక్కా ఆనంద్‌బాబు
- రేపల్లె – అనగాని సత్యప్రసాద్
- బాపట్ల – వి.నరేంద్ర వర్మ
- ప్రత్తిపాడు(ఎస్సీ)–బూర్ల రామాంజినేయులు
- చిలకలూరిపేట–ప్రత్తిపాటి పుల్లారావు
- సత్తెనపల్లి–కన్నా లక్ష్మినారాయణ
- వినుకొండ–జీవీ ఆంజనేయులు
- మాచర్ల–జూలకంటి బ్రహ్మానందరెడ్డి
- యర్రగొండపాలెం (ఎస్సీ) – గూడూరి ఎరిక్సన్ బాబు
- పర్చూరు – ఏలూరి సాంబశివరావు
- అద్దంకి – గొట్టిపాటి రవికుమార్
- సంతనూతలపాడు (ఎస్సీ) – బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్
- ఒంగోలు – దామచర్ల జనార్దనరావు
- కొండపి – డోలా బాల వీరాంజనేయస్వామి
- కనిగిరి – ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
- కావలి – కావ్య కృష్ణారెడ్డి
- నెల్లూరు సిటీ – పి. నారాయణ
- నెల్లూరు రూరల్ – కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- గూడూరు (ఎస్సీ) – పాశం సునీల్‌కుమార్
- సూళ్లూరుపేట (ఎస్సీ) – నెలవేల విజయశ్రీ
- ఉదయగిరి – కాకర్ల సురేశ్
- కడప – మాధవిరెడ్డి
- రాయచోటి – మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- పులివెందుల– మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
- మైదుకూరు – పుట్టా సుధాకర్ యాదవ్
- ఆళ్లగడ్డ – భూమా అఖిలప్రియ
- శ్రీశైలం – బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
- కర్నూలు – టీజీ భరత్
- పాణ్యం – గౌరు చరితా రెడ్డి
- నంద్యాల – ఎన్ఎండీ ఫరూక్
- బనగానపల్లి – బీసీ జనార్దనరెడ్డి
- డోన్ – కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి
- పత్తికొండ – కేఈ శ్యాంబాబు
- కోడుమూరు – బొగ్గుల దస్తగిరి
- రాయదుర్గం – కాలవ శ్రీనివాసులు
- ఉరవకొండ – పయ్యావుల కేశవ్
- తాడిపత్రి – జేసీ అస్మిత్ రెడ్డి
- శింగనమల (ఎస్సీ) – బండారు శ్రావణి శ్రీ
- కల్యాణదుర్గం – అమిలినేని సురేంద్రబాబు
- రాప్తాడు – పరిటాల సునీత
- మడకశిర (ఎస్సీ) – ఎం.ఈ. సునీల్‌కుమార్
- హిందూపురం – నందమూరి బాలకృష్ణ
- పెనుకొండ – సవిత
- తంబళ్లపల్లె – జయచంద్రారెడ్డి
- పీలేరు – నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి
- నగరి – గాలి భానుప్రకాశ్
- గంగాధర నెల్లూరు (ఎస్సీ)–డాక్టర్ వీఎం. థామస్
- చిత్తూరు – గురజాల జగన్ మోహన్
- పలమనేరు – ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి
- కుప్పం – నారా చంద్రబాబు నాయుడు

# సెప్టెంబరు నాటికి 2యూనిట్లు సిద్ధం

**హైదరాబాద్, కెరటం న్యూస్–ఫిబ్రవరి24:** తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభించే దిశగా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. వైటీపీఎస్‌లో కీలకమైన ప్రజాభిప్రాయసేకరణ కూడా పూర్తవడంతో పనులు వేగవంతం చేయాలని జెన్‌కో ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్ల పాలెంలో చేపట్టిన యాదాద్రి అల్ట్రా మెగా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్తు కేంద్రం' ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే వైటీపీఎస్ పనుల పురోగతిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. వైటీపీఎస్‌లో ఉన్నతాధికారులతో ముగ్గురు మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్లాంటులో యూనిట్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది? బొగ్గును తరలించడానికి రైల్వే ట్రాక్ నిర్మాణం పురోగతి, గతంలో చేసిన పనుల్లో బిల్లుల చెల్లింపులు, రానున్న కాలంలో జరగాల్సిన పనులు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో అక్రమాలు, ఇంకా ఎంత మందికి పరిహారం ఇవ్వాల్సి ఉంది.. తదితర అంశాలపై మంత్రులు జెన్‌కో అధికారులతో సమీక్షించారు.

# ఖమ్మం కాంగ్రెస్‌లో జోష్..

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల్లో సిట్టింగ్ ఎంపీ, బిఆర్ఎస్ లోక్సభ పక్షనేత నామా నాగేశ్వరరావును ఒంటరిని చేసే ప్రయత్నం జరుగుతున్నట్లు ఆ పార్టీ కార్యకర్తలే ఆందోళన చెందుతున్నారు.

**కాంగ్రెస్‌లో పెరిగిన జోష్..:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ చేదు ఫలితాలనే చవిచూసింది. భద్రాచలం మినహా మిగిలిన 9 నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులు ఓటమిపాలయ్యారు. కాంగ్రెస్ 8, సిపిఐ ఒక స్థానంలో గెలుపొందాయి. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో జిల్లాకు మూడు మంత్రి పదవులు దక్కాయి. డిప్యూటీ సిఎంగా మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు కీలక పదవులు పొందారు. ముగ్గరికీ ప్రధానమైన శాఖలే దక్కడంతో రాష్ట్రంలో జిల్లాకు అమితమైన ప్రాధాన్యత దక్కినట్లైంది. దీంతో జిల్లా కాంగ్రెస్లో జోష్ నెలకొంది. ఈ జోష్ తో రానున్న లోక్ సభ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ను చిత్తు చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో భారీగా చేరికలను సైతం ఆ పార్టీ ప్రోత్సహిస్తోంది. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఖమ్మం కార్పొరేషన్ లో బీఆర్ఎస్ కు చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఆ పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో కనిపిస్తున్నాయి.

**ఆ ఒక్క సమావేశమే..:** బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ కు మరింత భిన్నంగా నైరాశ్యంలో కూరుకుపోతోంది. హైదరాబాద్ లో జరిగిన సమీక్షా సమావేశం మినహా లోక్సభ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ను సమాయత్తం చేసేందుకు ఆ పార్టీ ఎలాంటి సభలూ, సమావేశాలూ నిర్వహించ లేదు. ఓటమి నుంచి కోలుకోని మాజీ ఎంఎల్ఎలు నియోజకవర్గం పట్ల అంటీముట్టనట్లుగా ఉంటున్నట్లు కనబడుతోంది. ఒకరిద్దరు మినహా మిగతా వారు నియోజకవర్గానికి అడపాదడపా వచ్చి పోతున్నారు. దీంతో క్యాడర్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే పలు చోట్ల పార్టీ నాయకులు కండువాలు మారుస్తున్నారు. ఇదిలా ఉంటే రానున్న లోక్సభ ఎన్నికల్లో పార్టీ భారీ మూల్యాన్ని చెల్లించుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**ఎవరికి వారే..:** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభావాన్ని చవిచూసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే గడుపుతున్నట్లు తెలుస్తోంది. నెలలో ఒకటి, రెండ్రోజులు మాత్రమే ఆయన ఖమ్మంలో సమయం కేటాయిస్తున్నారన్న అసంతృప్తి పార్టీ క్యాడర్ లో ఉంది. ఖమ్మం ఎంపీ స్థానం 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉంది. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించుకునే క్రమంలో మాజీ మంత్రి ఈ ఏడు నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాల్సి ఉంది. అయితే సొంత నియోజకవర్గమైన ఖమ్మంలోనే పువ్వాడ ఎక్కువ సమయం కార్యకర్తలతో గడుపుతున్నట్లు కనిపించడం లేదు. మరి మిగిలిన నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ ఇంకెంత నైరాశ్యంలో ఉంటుందో అంచనా వేసుకోవాలి. అలాగే ఎన్నికల్లో ఓడిపోయిన మాజీ ఎంఎల్ఎలు సైతం అంతా ఎవరికి వారే అన్న చందంగా వ్యవహరిస్తుండడం ఆ పార్టీ కార్యకర్తలకు మింగుడుపడడం లేదు. అందరూ కలిసి జిల్లా వ్యాప్తంగా ఒక్కసారైనా సమావేశం నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదు. హైదరాబాద్ లో సమీక్ష సమావేశాలు జరిగాక జిల్లాలో ఆ పార్టీ సభలు, సమావేశాలు ఉధృతమవుతాయని కార్యకర్తలు ఆశించారు. క్యాడర్లో నూతనోత్తేజం నింపేందుకు అందరూ కలిసికట్టుగా వ్యవహరిస్తారనే కార్యకర్తల ఆశలు ఆడియాసలయ్యాయి. ఇప్పటి వరకు అలాంటి ఉత్సాహాభరిత వాతావరణమే ఆ పార్టీలో కనిపించడంలేదని ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు ఎంతగూడు కట్టుకుని ఉన్నాయో ఇట్టే అర్థమవుతోంది.

**గతం కంటే భిన్నం..:** 2018 ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ కు ఒక్క స్థానమే వచ్చింది. అయినా 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీ పుంజుకుని ఖమ్మం, మహబూబాబాద్ స్థానాలను గెలుచుకుంది. గతంలో అసెంబ్లీ స్థానాలు ఓడిపోయినా పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండడంతో కార్యకర్తలు జోష్ తో పని చేశారు. అప్పుడు తుమ్మల, పొంగులేటి ఆ పార్టీ లోనే ఉన్నారు. దీంతో నామ నాగేశ్వరరావుకు గెలుపు సునాయాసమైంది. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉంది. గతంలోలాగానే మొన్నటి ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ కు ఒక్క స్థానమే వచ్చింది. అది మహబూబాబాద్ లోక్సభ పరిధిలో ఉంది. ఖమ్మం లోక్సభ పరిధిలో ఒక్క అసెంబ్లీలోనూ బీఆర్ఎస్ ఎంఎల్ఎలు లేరు. అంతా కాంగ్రెస్ ఎంఎల్ఏలే.. ఈ లోక్సభ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా వాటిలో మూడింటికి ప్రాతినిధ్యం వహించే వారు ఇప్పుడు మంత్రులుగా రాష్ట్ర మంత్రివర్గంలో ప్రధాన భూమికలో ఉన్నారు. అందుకే ఈసారి బిఆర్ఎస్ కు గెలుపు అంత సునాయాసం కాదనే చర్చ రాజకీయవర్గాల్లో నడుస్తోంది. రెండు జిల్లాలోనూ పట్టున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఖమ్మం, మహబూబాబాద్ లోక్సభ స్థానాల ఇన్చార్జి బాధ్యతలను కాంగ్రెస్ అధిష్ఠానం అప్పగించింది. ఐక్యంగా ఉన్న కాంగ్రెస్ ను ఢీకొనడం బిఆర్ఎస్ కు సాధ్యం కాదనే అభిప్రాయం ఆ పార్టీలోనే వ్యక్తమవుతోంది. రానున్న కాలంలో పార్టీ క్యాడర్ ను ఏకతాటిపైకి తెచ్చి ఎన్నికలకు నామ నాగేశ్వరరావు ఎలా సమాయత్తమవుతారనేది వేచి చూడాల్సిందే.

# ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డి

**హైదరాబాద్, కెరటం న్యూస్–ఫిబ్రవరి24:** తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం కొనసాగుతోంది. తాజాగా ప్రణాళిక సంఘాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డికి స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చోటే దక్కని వారికి నామినేటెడ్ పోస్టులను ఖరారు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. వనపర్తి నియోజకవర్గం నుంచి ముందుగా చిన్నారెడ్డి పేరును ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చే సమయంలో ఆ సీటును మెఘా రెడ్డికి కేటాయించింది. చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు ఇస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అనూహ్యంగా స్టేట్ ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ.మూడు రోజుల క్రితమే ఆర్థిక సంఘాన్ని కూడా నియమించింది సీఎం రేవంత్ సర్కార్. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను ప్రభుత్వం నియమించింది. కమిషన్ సభ్యులుగా ఎం. రమేశ్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, మాలోత్ నెహ్రూ నాయక్‌లను నియమించారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

# టీఎస్పీఎస్సీ గ్రూప్–1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్, కెరటం న్యూస్–ఫిబ్రవరి24:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ 2024 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. తెలంగాణ పీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష 2024 మే, జూన్‌లో జరిగే అవకాశం ఉంది. టీఎస్పీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్ 2024 కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియను కమిషన్ ప్రారంభించింది.డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సహా మొత్తం 563 ఖాళీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులకు అభ్యర్థులందరూ అప్లికేషన్ ఫీజు రూ.200 చెల్లించాలి. పరీక్ష ఫీజు కాకుండా రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ దరఖాస్తుదారులందరికీ పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. 26 ఏప్రిల్ 2022 తేదీ నోటిఫికేషన్ నంబర్ 04/2022 కోసం గతంలో దరఖాస్తు చేసిన, ఫీజు చెల్లించిన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ కోసం మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష 2024 ఎంపిక ప్రక్రియలో మూడు రౌండ్‌లు ఉంటుంది. ఇందులో ప్రీ, మెయిన్స్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ రౌండ్స్ ఉంటాయి. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో ఒక పేపర్ ఉంటుంది, దీనిలో 150 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తొలగిస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 2.5 గంటలు, ప్రధాన పరీక్ష పేపర్ 3 గంటల పాటు ఉంటుంది.

# వనంలోకి సమ్మక్క..

**ములుగు, కెరటం న్యూస్–ఫిబ్రవరి 24:** తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం మహాజాతర ముగిసింది. నాలుగు రోజులుగా కోటిన్నర మంది భక్తుల మొక్కులందుకున్న వన దేవతలు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను శనివారం సాయంత్రం వడ్డెలు (గిరిజన పూజారులు) ప్రత్యేక పూజల మధ్య వనప్రవేశం చేయించారు. ఉద్విగ్నంగా సాగిన ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు జాతర చివరిరోజు కూడా భక్తులు పోటెత్తారు. వనదేవతలు అడవికి చేరే వేడుక సమయంలో వాన జల్లులు కురవడం గమనార్హం. చివరిరోజు కార్యక్రమం ఇలా.. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల వన ప్రవేశం ప్రక్రియ శనివారం సాయంత్రం 4 గంటలకు మొదలై సుమారు రాత్రి ఏడున్నర వరకు సాగింది. తల్లులను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి అడవిలోకి చేర్చారు. ఈ క్రమంలో మధ్యాహ్నం నుంచే గద్దెల దగ్గర గిరిజన ఆచారాలతో ప్రత్యేక పూజలు జరిగాయి. సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలోని వడ్డెల బృందం గద్దెలపైకి చేరుకుంది. పూజల తర్వాత సమ్మక్క తల్లిని గద్దెల ప్రాంగణం నుంచి భక్తులను దాటుకుంటూ బయటికి తీసుకెళ్లి రాత్రి 7.27 గంటల సమయంలో చిలకలగుట్టకు చేర్చారు. ఇలా ఓవైపు వనప్రవేశ పూజలు జరుగుతుండగానే గిరిజన సంప్రదాయం ప్రకారం.. సమ్మక్క గద్దెలపై భక్తులు సమర్పించిన చీరసారెలు, బంగారం, పసుపు కుంకుమలను స్థానికులు తీసుకునే కార్యక్రమం జరిగింది. బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ ప్రసాదాన్ని తీసుకునేందుకు పోటీపడ్డారు. దీనితో ఒక్కసారిగా గద్దెల ప్రాంగణమంతా కోలాహలంగా మారింది.

**కన్నెపల్లికి సారలమ్మ.. :** సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, ఇతర వడ్డెలు సారలమ్మ గద్దె వద్ద గిరిజన సంప్రదాయం ప్రకారం రహస్య పూజలు నిర్వహించారు. గద్దెలపై ఉన్న సారలమ్మ రూపాన్ని కాక సారయ్య నేతృత్వంలోని పూజారుల బృందం కన్నెపల్లికి తీసుకెళ్లింది. గద్దెపై ప్రతిష్ఠించిన మొంటె (వెదురుబుట్ట)ను తీసుకుని జంపన్న వాగు మీదుగా కన్నెపల్లికి చేర్చారు. ఈ సమయంలో భక్తులు పూజారులను తాకడానికి ప్రయత్నించారు. మరోవైపు గోవిందరాజులు, పగిడిద్దరాజుల గద్దెల వద్ద కూడా చివరిరోజు పూజలు జరిగాయి. ఊరేగింపుగా పగిడిద్దరాజును మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లకు.. గోవిందరాజులును ఏటూరునాగారం మండలం కొండాయికి తీసుకెళ్లారు. కాగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి దేవతల వనప్రవేశ సమయంలోనూ భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. దేవతల వనప్రవేశంతో మేడారం మహా జాతర ముగిసిందని ములుగు జిల్లా కలెక్టర్ త్రిపాఠి ప్రకటించారు. ప్రస్తుత మేడారం జాతరకు మొత్తంగా 1.45 కోట్ల మంది భక్తులు వచ్చారని.. వారు ఇక్కడికి చేరుకునేందుకు లక్షన్నర వాహనాలు వచ్చాయని అధికారులు వెల్లడించారు.

# ప్రజాప్రతినిధుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

**హైదరాబాద్, కెరటం న్యూస్–ఫిబ్రవరి24:** చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా గెలిచిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఊహించని రీతిలో కారు ప్రమాదానికి గురై మరణించింది. ఈ ఘటన అందరినీ దిగ్భ్రాంతి గురి చేసింది.

తన తండ్రి సాయన్న మరణించిన సంవత్సరానికి ఆమె కూడా ప్రాణాలు వదలటం మరింత కలిచివేసింది. అయితే ఈ ప్రమాదానికి కారణం. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడపటం, అతివేగమేనని పోలీసులు నిర్ధారించారు. కాగా లాస్య నందిత ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఇది రెండు కారు ప్రమాదం. శుక్రవారం జరిగిన ప్రమాదానికి కారణం డ్రైవర్ ఆకాశే.. అయితే నల్గొండలో జరిగిన బీఆర్ఎస్ సభ నుంచి వస్తున్నప్పుడు ఆకాష్ కారు నడిపించాడు. అప్పుడూ ఓ వాహనాన్ని తప్పించబోయి.. యాక్సిడెంట్ చేశాడు. అయితే ఈ ప్రమాదానికి ఓ వ్యక్తి మరణించినట్లు సమాచారం . అయితే వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు.

# మేడారం మహా జాతర విజయవంతం..

**ములుగు, కెరటం న్యూస్–ఫిబ్రవరి24:** మేడారం మహా జాతర విజయవంతమైంది. 4రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియనుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధు రాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్ల డించారు. చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంత మైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్ర వేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చె ప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికా రులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకుధన్యవాదాలు తెలిపారు.

# మోడీ నిరంకుశ విధానాలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

కెరటం న్యూస్) నేలకొండపల్లి 24

ఢిల్లీ రైతు ఉద్యమం మీద కాల్పులు జరిపినందుకు నిరసనగా సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాలు ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు అనేక వ్యయ ప్రయాసలకు తట్టుకుని పంటలు పండిస్తే, పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేస్తానని మోడీ గతంలో హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని అమలు చేయాలని రైతులు మళ్లీ చలో ఢిల్లీ పిలుపునిచ్చి శాంతియుతంగా ప్రదర్శన చేస్తుండగా మీద మోడీ ప్రభుత్వం కక్షగట్టి కాల్పులు జరిపిందని మండిపడ్డారు ప్రధాని మోడీ నిరంకుశ విధానాలలో భాగంగా రైతులపై జరిపిన కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం జరిగిన పోలీసు కాల్పుల్లో యువరైతు శుభకరన్ సింగ్ మృతి చెందటం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ధమనకాండ వల్ల అనేకమంది రైతులు గాయపడ్డారన్నారు. విచక్షణారహిత ప్రభుత్వ నిర్బంధాన్ని సిపిఎం మండల కమిటీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లక్కింపూర్ కేరిలో నిర్లక్ష్యంగా రైతులపైకి కారు నడిపి అనేకమంది మరణానికి కారణమైన కేంద్ర మంత్రి కొడుకును శిక్షించకుండా మోడీ సర్కారు కాపాడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల మీద గుదిబండగా తెచ్చిన విద్యుత్తు బిల్లు 2020 ని వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నా పట్టించుకోని



మోడీ, ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఆ చట్టాన్ని ఉపసంహరించికోవాలని డిమాండ్ చేశారు. రైతులు కొనసాగిస్తున్నది న్యాయమైన ఉద్యమనీ కేంద్ర ప్రభుత్వం మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమన్నారు. మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు మళ్లీ మొదలైన ఈ ఉద్యమంలో నేలకొండపల్లి రైతులందరూ పార్టీలకతీతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెల్లం లక్ష్మి, ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, కె.వి చారి చావా రామయ్య, యేసు, సామల మల్లికార్జునరావు, పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన గిరిజనేతరుని పై ఎల్‌టిఆర్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని

**ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 24 దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామ పంచాయతీ సీతానగరం జయంతి కాలనీ లో ఏజెన్సీ చట్టం 1 7/0 కి విరుద్ధంగా ప్రభుత్వ భూమిని అక్రమించిన గిరిజనేతరుని పై భూ బదలాయింపు నిరోధక చట్టం ప్రకారం ఎల్ టి ఆర్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం అధికారులను డిమాండ్ చేసింది శనివారం ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అద్యక్షుడు సోందె మల్లుదొర సీతానగరంలో గిరిజనేతరుడు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాన్ని శనివారం పరిశీలించి సంఘం ఆకుపచ్చ జండాలను స్థలంలో పాతారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్ణశాల గ్రామపంచాయతీ సీతానగరం గ్రామం జయంతి కాలనీ ప్రధాన రహదారి ప్రక్కన ప్రభుత్వ స్థలాన్ని ఒక గిరిజనేతరుడు 1/70 చట్టానికి విరుద్ధంగా ఆక్రమించుకొని భవన



నిర్మాణం కొసం ఆ స్థలంలో తాత్కాలికంగా రేకుల షెడ్డు నిర్మించి మట్టి ఇసుక తోలించడం జరిగిందని బహిరంగంగా ఇంత జరుగుతున్న ఏజెన్సీ చట్టాలను అమలు చేయవలసిన రెవెన్యూ అధికారులు గానీ గ్రామపంచాయతీ అధికారులు గానీ అటువైపు తొంగి చూడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు గిరిజనేత్రుడు ఆక్రమించిన ఈ ప్రభుత్వ స్థలంపై స్థానిక రెవిన్యూ అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణ విషయంపై సంబంధించిన ఆధారాలతో మండల రెవెన్యూ అధికారులకు భద్రాచలం ఐటిడిఏ పిఓ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు అధికారులు నిర్లక్ష్యంతోనే కొందరు అధికారుల చేతివాటంతోనే ఏజెన్సీ ప్రాంతంలో యదేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం అమాయక గిరిజనుల ఆర్థిక ఇబ్బందులను అసరా చేసుకొని కారు చౌకగా భూములు కొనుగోలు చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని ఆక్రమించిన గిరిజన అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆద్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయనతోపాటు డివిజన్ కార్యదర్శి కోర%శీ% మురళి వాగే వెంకట్ తాటి మహేష్ లు పాల్గొన్నారు



## విశ్వశాంతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తాండ్ర వినోద్ రావు

**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

కొత్తగూడెం చండీ పీఠం అధ్వర్యంలో బ్రహ్మశ్రీ దండిబోట్ల రామాంజన్ కుమార్ శర్మ గారి నేతృత్వంలో శ్రీ లక్ష్మి గార్డెన్స్ వేదికగా జరుగుతున్న అష్ట లక్ష్మి యాగ సహిత విశ్వశాంతి కళ్యాణ మహోత్సవంలో బీజేపీ నాయకులు తాండ్ర వినోద్ రావు గారు ఈ రోజు పాల్గొన్నారు. వారికి వేద పండితులు ఘన స్వాగతం పలికారు. 3000 మందికి పైగా భక్తులు లలితా కనకధార పారాయణ చేశారు. వేద పండితులు మంత్రో చ్ఛార ణలతో గణపతి, శివ , నరసింహస్వామి , వెంకటేశ్వర స్వామి , శ్రీరామ కళ్యాణ ఉత్సవాలని నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, సమగ్రాభివృద్ధి చెందాలని వినోద్ రావు గారు ప్రార్థించారు. కార్యక్రమ నిర్వాహకులు వారికి ప్రసా దం, శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేసారు.



## మంత్రి తుమ్మలను కలిసిన డీసిసిబీ చైర్మన్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు కోపరేటివ్, టెక్స్ టైల్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ నందు కలిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు మరియు రాష్ట్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ శ్రీ దొండపాటి వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల డిసిసిబీ చైర్మన్ కు అభినందనలు తెలిపారు.

## యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ముస్తఫా నగర్ కొనకంచి సంజీవరావు నివాస ప్రాంగణంలో గులగట్టు ఎల్లయ్య అధ్యక్షతన (రిటైర్డ్ ఆర్డీవో ) విస్తృతస్థాయి సమావేశం జరిగింది . ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బి,జి క్లెమెంట్ పాల్గొని మాట్లాడుతూ యూనిటీ ఆఫ్ మాల ఆవిర్భవించి అనతి కాలంలోనే ప్రజల పక్షాన పని చేసి మంచి పేరు తెచ్చుకోవడం సంతోషకరమని భవిష్యత్తు కాలములో కూడా రెట్టించిన ఉత్సాహంతో జిల్లా కమిటీ పనిచేయాలని సూచించారు . రిజిస్టరుడు సంఘంగా జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగినఏకైక సంఘంగా యూనిటీ ఆఫ్ మాల ఉండటం గొప్ప విషయమని ప్రశంసించడం జరిగింది . మాలల అభివృద్ధి ఐక్యత ఆత్మగౌరవం ప్రధాన లక్ష్యంగా అంబేద్కర్ ఆసియా సాధనలో రాజ్యాంగ రక్షణకై ప్రతి మాల పాటుపడాలని కోరడం జరిగింది . ఈ సమావేశంలో జిల్లాస్థాయిలో 111 మంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు . అందులో 85 మంది కౌన్సిల్ సభ్యులుగా , మరియు 7గురు మహిళలు 19 మంది పురుషులతో యూనిటీ ఆఫ్ మాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఖమ్మం జిల్లాలోని 15 మండలాల నుండి ఈ సమావేశానికి



హాజరైనారు . ఈ సంఘానికి వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాగటి మధు , అధ్యక్షులుగా కందుల ఉపేందర్ , జిల్లాప్రధాన కార్యదర్శిగా గుమ్మడి కనకరాజు , ట్రెజరీగా చింతల రవి లతో పాటు నలుగురు ఉపాధ్యక్షులు , నలుగురు కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులను మొత్తం 26 మందితో ఎన్ని కోవడం జరిగింది . ఈ సందర్భంగా వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులను మాలల ఐక్యత కోసం కృషి చేసినందుకు గాను సన్మానించడం జరిగింది . ఈ సమావేశం మొత్తం కూడా స్టీరింగ్ కమిటీ సభ్యులు సుఖ భోగి కోటేశ్వరరావు , మేడికొండ శౌరి , మోటపోతుల బాబురావు , చిలక బత్తిని కనకయ్య పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది

# దేశంలో రైతుకు రక్షణ కరువు



**ఐక్య ఉద్యమాలే రైతుకు రక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్**

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో రైతుకు రక్షణ కరువైందని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు. రైతుకు దన్నుగా నిలవని ఏ ప్రభుత్వం మనజాలదని ప్రస్తుత పాలకులు సైతం ఆ విషయాన్ని గుర్తెరగాలని ఆయన సూచించారు. కిసాన్ సంయుక్త మోర్చా తెలంగాణ విద్యా వంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు, ఢిల్లీ ఆందోళన - ప్రభుత్వ తీరు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన -జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ భారత దేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఇందుకు కారణం కొంత మేర ప్రకృతి కారణమైతే 80 శాతం పాలక వర్గాల తీరే సంక్షోభానికి కారణ మన్నారు. పారిశ్రామిక వర్గాల పైన ప్రత్యేకించి కార్పొరేట్ రంగాల పై ఉన్న ప్రేమ రైతాంగం పై పాలకులకు లేకపోవడం శోచనీయమన్నారు. కార్పొరేట్ సేవలో పాలకులు తరిస్తున్నారని అప్పుల పాలైన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఆర్థిక నిబంధనలు అడ్డు వస్తాయి కానీ కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రద్దు చేసేందుకు మాత్రం ఎటువంటి నిబంధనలు అడ్డు రావని చంద్రకుమార్ తెలిపారు. రైతాంగంతో పాటు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేసే నూతన సాగు చట్టాలను రద్దు చేయాలని రైతాంగం చారిత్రాత్మక పోరాటం - నిర్వహిస్తుందని ఇందులో పాల్గొంటున్న రైతులు చారితార్ధులని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించ నంత కాలం ఈ ఇబ్బందులు తప్పవని చెప్పిన చంద్రకుమార్ రైతుల పట్ల పాలకులు శత్రు పూరిత వైఖరిని -అవలం భిస్తున్నారని ఇది ఎప్పటికీ సమాంజసం కాదన్నారు. రైతాంగ హక్కులను పరిరక్షించాల్సిన పాలకులే భక్షిస్తే ఢిల్లీ తరహా పోరా టాలు రాక తప్పదన్నారు. ఇప్పటికైనా ఐక్య ఉద్యమాలే రైతుకు రక్ష అన్నారు. మున్ముందు పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు మరిన్ని పోరాటాలకు సిద్దం కావాలని రైతాంగానికి పిలుపు నిచ్చారు. ఢిల్లీ తరహా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు సంఘీభావంగా మార్చి 14న జరిగే ఆందోళనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు. వంజాకు లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సంఘ్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు రాయల చంద్రశే ఖర్రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండ పాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి బొంతు రాం బాబు, వివిధ రైతు సంఘాల నాయకులు మలీదు నాగేశ్వర రావు,అడపా రామకోటయ్య, ఇంద్రసేన, తెలంగాణ విద్యా వం తుల వేదిక అధ్యక్షులు రవీందర్. అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సెల్ టవర్ వద్దు సారూ...

**(ముదిగొండ, ఫిబ్రవరి 24, కెరటం న్యూస్)**

మండల పరిధి వనవారి కిష్టాపురం గ్రామంలో అనుమతులు లేకుండా సెల్ టవర్ నిర్మాణ ప్రయత్నం చేస్తున్న కోదుమూరి నాగేశ్వరరావు నిర్మాణం చేస్తూ ఉన్న సెల్ టవర్ స్థలము వనం వారి కిష్టాపురం గ్రామం అంబేద్కర్ సెంటర్ మధ్యలో ఉన్నది అట్టి స్థలము నలువైపులా నివసించే ఇండ్లు ఉన్నవి ఆ ఇండ్లు కూడా ఆరు ఏడు గజాల దూరంలోనే ఉన్నవి కనుక ఆ సెల్ టవర్ వల్ల రేడియేషన్ జనరేటర్ శబ్దాలు కరెంట్ వల్ల మా చిన్న పిల్లలకు మాకు ప్రమాదకరంగా ఇబ్బందికరంగా ఉంటుంది కనుక అట్టి టవర్ నీ ఆ స్థలములో వేయకుండా నిలిపి వేయాలని చుట్టుప్రక్కల నివసిస్తున్న ఇండ్లవారు ప్రభుత్వ అధికారులుని కోరుకుంటున్నారు ఆ సెల్ టవర్ సిబ్బంది ని అక్కడ ఇండ్లవారు సార్ ఇక్కడ టవరు వేయొద్దు అంటే ఆ సిబ్బంది మీరు ఏం చేస్తా రో చేసుకోండి కేసు పెట్టుకుంటారా పెట్టుకోండి మేము వేసేది వేసేదే అని ఆ ఇండ్ల వారిని బెదిరిస్తూ ఉన్నారు అని ఆ ఇండ్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వారి పైన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు



## జీళ్లచెరువు వెంకటేశుడి సన్నిధిలో ప్రసాద్ రెడ్డి దంపతుల పూజలు..

**108 జంటల నడుమ వైభవంగా స్వామి వారి కళ్యాణ వేడుక**

**(కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి)**

శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని జీళ్ల చెరువు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మి దంపతులు శనివారం హాజరయ్యారు. చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో 108 జంటల నడుమ ..ప్రసాద్ రెడ్డి దంపతులు విశేష పూజలు గావించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా.. సంద ర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి, నాయ కులు జొన్నలగడ్డ రవి, ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, సుధాకర్ రెడ్డి, లింగా రెడ్డి, చాట్ల సత్యనారాయణ, భీష్మాచారి, ఏనుగు వెంకట్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ వీరబాబు, నారాయణాచార్యులు పాల్గొన్నారు.

**సల్లంగా చూడండి..సమ్మక్క, సారక్క**

నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెంలో వనదేవతలు సమ్మక్క, సారక్కల గద్దెల వద్ద పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి గుడిలో కాళీమాతకు కూడా మొక్కుకున్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలవాలని అభ్యర్థన

**(కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి)**



గార్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ బజార్ చెందిన ఆటో డ్రైవర్ షేక్ హుస్సేన్ గారి భార్య షేక్ షాహిదా నాలుగు రోజుల క్రితం ఇంట్లో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడటంతో తలకు బలమైన గాయాలు కావడంతో కుటుంబం సభ్యులు స్థానిక హాస్పిటల్లో చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని పంజాగుట్ట ఏరియాలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, హాస్పిటల్ చికిత్స రోజుకు దాదాపు విలువైన ఇంజక్షన్స్ ట్రీట్మెంట్ కోసం రోజుకు లక్షన్నర ఖర్చు అవుతుందని, పెళ్లికి వచ్చిన కూతురు కోసం దాచిన డబ్బులు మొత్తం ఖర్చు అయ్యాయని, రేక్కడితే డోక్కడే కుటుంబానికి చెందిన షాహిదా కు దాతలు సహృదయంతో మీకు తోచినంత సహాయం చేసి మెరుగైన చికిత్స కోసం సహాయం చేయాలని వీరి యొక్క ఫోన్ పే, గూగుల్ పే, కాంటాక్ట్ నెంబర్ :9849313868 గల నెంబర్ డబ్బులు పంపించి తన భార్య ప్రాణాలు కాపాడాలని బాధ్యుడు షేక్ హుస్సేన్ అందరిని వేడుకుంటున్నాడు




## పెన్షన్ 20 వెలు ప్రభుత్వానికి ఇచ్చిన ఏఆర్ కానిస్టేబుల్ గులాం జాఫర్

**(మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి)**

ఏఅర్ కానిస్టేబుల్ తనకు వచ్చే నెలసరి పెన్షన్ రూ. 20,000 ను రాష్ట్ర ప్రభుత్వానికి చేయూతగా అందిస్తూ , ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వానికి తన వంతు సహాయాన్ని ఫిబ్రవరి నెల పెన్షన్ ను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అందిస్తున్నట్లు ఏఆర్ కానిస్టేబుల్ గులాం జాఫర్ శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మానవత దృక్పథంతో ప్రభుత్వానికి అండగా ఉండాలన్న సంకల్పంతో జాఫర్ గారు తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ 78 సంవత్సరాల వయసు కలిగిన గులాం జాఫర్ ని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు శాలువా కప్పి మెమెంటో అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# ఇష్టంతో చదవాలి.. అనుకున్నది సాధించాలి




**ట్రస్మా అధ్యక్షులు కాంతారావు**
**(ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్)**

విద్యార్థులు చదువు ను కష్టపడి కాకుండా ఎంతో ఇష్టపడి చదవటం వారికి ఎంతో అవసరమని ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు మరియు మామిల్లగుడెం కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. నగరం లోని స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో శుక్రవారం వి.డి.ఓస్. కాలనీ లోని తెలంగాణ నారాయణ స్కూల్ మరియు మామిళ్ళ గూడెం లోని మోంటెస్సోరి హై స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన పాఠశాలల వార్షికోత్సవాన్ని ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ గుర్రం కాంతారావు గారు మరియు ఖమ్మం కార్పోరేషన్ 49వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ దుద్దుకూరి వెంకటేశ్వర్లు గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థుల్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి తన జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాకారం చేసుకునే దిశగా తన వంతు ప్రయత్నం చేయాలని, అలాగే చదువుతో పాటు ప్రతి విద్యార్థి ఆటలు మరియు కళలు పట్ల కూడా మక్కువ పెంచుకోవాలని" అన్నారు. పాఠశాల డైరెక్టర్లు లక్కీరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, గన్నవరపు చంద్రశేఖర్ రావు మరియు కొదుమూరి నాగపవన్ లు మాట్లాడుతూ 'తమ పాఠశాలలలో రెగ్యులర్ చదువుతో పాటు ఫౌండేషన్ విద్య పై దృష్టి పెట్టి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని, క్రీడలతో కూడా తగు ప్రాధాన్యం ఇస్తామని, తమ పూర్వ విద్యార్థులు ప్రస్తుతం దేశం లోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించుకున్నారని , అది తమ పాఠశాలలకు ఎంతో గర్వ కారణం అని " అన్నారు. పలు అంశాలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రతిభ చూపిస్తున్న పూర్వ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన కళా రూపాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. వారు ప్రదర్శించిన బతుకమ్మ, బోనాలు, మేడారం జాతర విశిష్టత, రామాయణం లోని ముఖ్య ఘట్టాలు మరియు పిరమిడ్స్ అందరి ఒళ్ళు గగుర్పాటు చెందేలా చేశాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ నరేంద్ర వర్మ, వైస్ ప్రిన్సిపల్ సింహ రాజు మాంటిసోరి ఇన్చార్జెస్ సందీప్, నాగనాథ్, కమల మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ పై సన్నగిల్లుతున్న విశ్వాసం

- **కుప్పకూలుతున్న ప్రజాస్వామిక వ్యవస్థలు**
- **ఆలస్యమవుతున్న తీర్పులు కొత్త న్యాయస్థానాల ఏర్పాటు**
- **అవినీతి లేని సమాజం కోసం ప్రయత్నించండి.**
- **న్యాయం పేదల పక్షాన నిలవాలి**
- **ఐఏఎల్ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్**



**(ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్)**

పాలక వర్గాల, రాజకీయ నేతల జోక్యంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని రిటైర్డ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చంద్ర కుమార్ పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ సమర్థవం తంగా, నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని లేదంటే ప్రజాస్వామ్యం ప్రమా దంలో పడుతుందని ఆయన హెచ్చరిస్తూ ఛండీఘ డ్ కార్పోరేషన్ ఎన్నికల ఫలితాలు సుప్రీం తీర్పును ఉదహరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఉమ్మడి ఖమ్మంజిల్లా -తొమ్మి దవ మహాసభ శనివారం మేకల భాస్కర్రావు ప్రాంగణం (డిపిఆర్సి) లో జరిగింది. పెమ్మసాని పట్టాభి, ఉదయ్ భాస్కర్ -అధ్యక్ష వర్గంగా వ్యవహ రించిన ఈ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్లో ఉండటం శ్రేయస్కారం కాదని త్వరిత గతిన తీర్పులు రావడం ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వారికి మేలు జరుగుతుందన్నారు. దాదాపు 50 శాతం కేసులు అనవసరమైనవిగా ఉంటున్నాయని ఇది బాధాకరమన్నారు. ప్రభు త్వాలు -అనవసర వ్యాజ్యాలకు పోయి సమయం, ప్రజా ధనం వృథా చేస్తున్నాయన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి రూ. 20 వేల -ఆర్థిక లావాదేవీలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే రూ. 10 లక్షలు ప్రభుత్వం ఖర్చు పెడుతుందని కానీ ట్రిబ్యూ నల్స్ తీర్పును -అంగీకరించడం లేదని ఇటువంటి ఉదహరణలు అనేకం ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తం గా న్యాయ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం సాగుతుందని న్యాయ వ్యవస్థకు సంబంధించిన అనేక చట్టాలను చర్చ లేకుండానే ఆమోదిస్తు న్నారని న్యాయ మూర్తుల ఎంపికకు సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం అటువం టిదేనని, న్యాయ ప్రమేయం లేకుండా ప్రధాని మంత్రి -వర్గ సభ్యుడు, విపక్ష నేతతో కూడిన న్యాయమూర్తులను ఎంపిక చేయడం సమాంజసం కాదన్నారు. దేశంలో పెరిగిన జనాభాకు -అను గుణంగా న్యాయస్థానాలు, సిబ్బంది పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రకుమార్ సూచిం చారు. కేంద్ర బడ్జెట్లో న్యాయశాఖకు కేటా యింపులు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని తెలి పారు. పదవీ విరమణ చేసిన వెంటనే రాజ్యసభ సభ్యులుగా, గవర్నర్లుగా నియమించబడటం ద్వారా తీర్పులలో అనుమానానికి తావిచ్చిన ట్లవుతుం దన్నారు. న్యాయవాదులు బాధితుల పక్కన - నిలవాలన్న చంద్రకుమార్, నిజాయితీ, నిబద్ధత న్యాయవాద వృత్తికి ప్రధానమైనవన్నారు. సంపన్న వర్గాలు బ్యాంకులను లూటీ చేసి విదేశాలకు పారిపోతున్న పట్టించుకోని పాలకులు రైతు తీసుకున్న అప్పు చెల్లించకపోతే ఇల్లు, పొలం జప్తు చేస్తున్నారని ఇది -వేల కోట్ల అప్పు తీసుకున్న వారికి ఎందుకు వర్తింపజేయడం లేదని ప్రశ్నిం చారు. వేమన పద్యాన్ని ఉదహరించిన చంద్ర కుమార్ -ఉన్నత స్థానాల్లో ఉన్న వారు కాసులకో, రాజకీయ ఒత్తిళ్లకో గురికావడం వల్లనే ఈ పరిస్థితి చోటు చేసుకుంటుందన్నారు. పాలక -వర్గాలు సక్రమంగా పనిచేయాలంటే ఎన్నికల్లో ప్రలోభాలను నిలువరించాలి. అందుకు నిజాయితీ గల ఎన్నికల కమిషన్ఉండాలన్నారు. చట్టాల మార్పు సామా న్యులకే సానుకూలత ఇవ్వాలి కానీ మారు తున్న చట్టాలు గుదిబండలుగా -మారుతున్నాయన్నారు. రూ.14 లక్షల కోట్లు ఎగవేత దారులకు లేని చట్టం లక్ష అప్పు తీసుకున్న రైతుకు వర్తింపజేయడం ఎంత వరకు సమాంజసం అన్న ప్రశ్నకు ఊతం కావాలి. న్యాయవాద సంఘాలు, ముఖ్యంగా ఐఏఎల్ లాంటి సంస్థలు మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని చంద్రకుమార్ సూచించారు. జూనియర్ న్యాయవాదులు జాలి, దయ, కరుణ, పేదల పట్ల ఆపేక్ష, పట్టుదల, తపనతో పనిచేయాలని వాదనలు వినాలని, మన సుతో చదవాలని, సీనియర్లను, న్యాయ మూర్తు లను -గౌరవించాలన్నారు. కొత్తగూడెం డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ వృత్తి సమస్యలపై -మాట్లాడారు. జూనియర్ న్యాయవాదులకు సూచనలు అంద జేశారు. మహాసభకు ముందు ఐఏఎల్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు పోట్ల మాధవరావు ఆవిష్కరించగా మేకల భాస్కర్ చిత్ర పటానికి బొమ్మగాని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐఏఎల్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి శేషగిరి ఆహ్వానితులను వేదికపైకి ఆహ్వానించగా ఈ మహాసభలలో దుస్సా జనార్ధన్, శ్రీనివాస్,మాధవరావు, అమర్చంద్, లతీఫ్, శివరామకృష్ణ, నవీన్, రామాంజనేయులు, కొల్లికొండ శరత్బాబు, రంజిత్ కుమార్, వెంకట గుప్తా, కాటమనేని రమేష్, రమేష్ కుమార్ మక్కడ్, మలీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని కలిసిన డిసిసిబీ ఛైర్మన్

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సత్కరించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు మరియు రాష్ట్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ దొండపాటి వెంకటేశ్వర రావు ను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆర్టీసి డ్రైవర్‌కు ఆర్థిక చేయూత

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీఎస్ ఆర్ టిసి మధిర డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ పుల్లారావు (మీనవోలు) గత కొన్ని నెలలుగా అనారోగ్య కారణంగా (పెరాలాసిస్ తో) అన్ఫిట్ కావటంతో వేతనం రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఉడతా భక్తిగా పుల్లారావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ ఆర్థిక సాయం పెద్దలు తిమ్మినేని రామారావు ఆధ్వర్యంలో డ్రైవర్ గోపాల్ రావు అందజేయడం జరిగింది.

# క్రీడా పోటీలతో ఐకమత్యం

**పొంగులేటి ప్రసాద్ రెడ్డి**
**పీఎస్ఆర్ క్రికెట్ పోటీల సందర్శన**
**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**



క్రీడా పోటీల ద్వారా యువకుల్లో ఐకమత్యం పెంపొందుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన కరుణగిరి సమీపంలోని మైదానంలో కొనసా గుతున్న పీఎస్ఆర్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను సంద ర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కాసేపు సరదాగా బ్యాటింగ్ చేసి అందరినీ ఉత్సాహపరిచారు. చక్కటి స్నేహపూర్వ వాతావరణం లో టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులు ఏనుగు మహేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. క్రికెట్ అంటే ఎంతో క్రేజ్ ఉంటుందని, అందులో ప్రతిభ చాటి ఎందరో పేరు ప్రఖ్యాతలు సంపాదిం చారని తెలిపారు. గెలుపోటములను పట్టించుకోకుండా.. క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. వ్యయప్రయా సాల కోర్చి.. విజయవంతంగా టోర్నీ నిర్వహించడం.. అభినం దనీయం అని అన్నారు.

**సంగమేశ్వరుని సందర్శించి..మారెమ్మకు మొక్కి..**

కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు తీర్థాలలోని సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆకేరు, బుగ్గేరు, మున్నేరు ల సంగమ ప్రాంతమైన తీర్థాల స్థల ప్రాశస్త్యం ఎంతో గొప్పదని అన్నారు. అనంతరం రెడ్డిపల్లి లోని మారెమ్మతల్లి దేవస్థానాన్ని సందర్శించి..అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు..ఆరేకోడు గ్రామంలో సిలివేరు బాబు కుమారుడి జంటను, లక్ష్మీ బృందావన కాలనీలో ఓ జంటను ఆశీర్వదించారు.

**మద్ది మల్లారెడ్డి ఇంట తేనీటి విందు..**

గొల్లపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి నివాసానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటిం చారు. తేనీటి విందు స్వీకరించి అందరి యోగక్షేమాలు తెలుసు కున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, బైరి హరనాధ బాబు, నాయకులు మద్ది వీరారెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, చాగంటి రవీందర్ రెడ్డి, ధరావత్ రామ్మూర్తి నాయక్, భుజంగ రెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కూర్మా రావు, ధరావత్ బాబు, మందడపు వెంకన్న, గుడిసెట్టి వెంకన్న, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి..

**డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు**
**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**



ఈ నెల ఇరవై ఆరో తారీకు వైరా కి వస్తున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర ని విజయవంతం చేయాలని వైరా అధ్యక్ష, కార్యదర్శులని కోరిన డాక్టర్ జీవీ గారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవీ గారు మాట్లాడుతూ మూడసారి మోడీ గారి సర్కారు రావడం కోసం మనమందరం కంకణ బద్ధులై పని చేయాలనీ, వైరా లో విజయ సంకల్ప యాత్రకి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలి అని పిలుపునిచారు . ఈ కార్యక్రమం లో వైరా టౌన్ బీజేపీ అధ్యక్షులు అలె వెంకటేశ్వర్లు గారు ,మండల ప్రధాన కార్యదర్శీ వెంకట కృష్ణ గారు , బీజేఎం వైరా అధ్యక్షులు యాదవ్ గారు , ఓబీసీ మోర్చా వైరా అధ్యక్షులు ఒర్సు శ్రీనివాసరావు గారు ,తదితరులు పాల్గొన్నారు .




## సిసి రోడ్లకు శంకుస్థాపనలు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

శనివారం మధిర మండలం ఇల్లూరు మహాదేవపురం. బయ్యారం గ్రామాలలో స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఆయా గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎంపీపీ మొండెం లలిత చేతుల మీదుగా పనులు మొదలు పెట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మండల సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాస్, సూర్యదేవర కోటేశ్వరావు, కోట డేవిడ్, ఇల్లురు గ్రామ శాఖ అధ్యక్షులు ఫతేపురపు సంగయ్య, అద్దంకి పూర్ణయ్య, కోటా చంటి, కోట రామారావు, నల్లపు ప్రసాద్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ జయరాజు, బయ్యారం గ్రామ శాఖ అధ్యక్షులు కళ్యాణ్ పృద్వి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా రెడ్ కలర్ డే

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో శనివారం రెడ్ కలర్ డే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ బి. అంజన బాబు మాట్లాడుతూ చిన్నారుల మానసిక వికాసం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని దానిలోని భాగంగా ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, టీచర్స్ శాంత, అంజలి,షాహిద,ప్రియాంక పాల్గొన్నారు.



## రైల్వే పురోభివృద్ధికి "నామ " కృషి

**(ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైల్వే పురోభివృద్ధికి అహర్నిశలు చేసిన కృషి ఫలితంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్లు ఎంతో అభివృద్ధి సాధించామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పార్లమెంట్ లో మాట్లాడడంతో పాటు ప్రధాన మంత్రి ని, రైల్వే మంత్రులను, ఇతర కేంద్ర మంత్రులను కలిసి, మాట్లాడి, లేఖలు అందించిన ఫలితంగా పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, ఆర్వోబీ, ఆర్యూబీ, అండర్ పాస్ ల నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ నెల 26న ప్రధాని ప్రారంభించే ముత్యాలగూడెం, మీనవోలు అండర్ పాస్ , కొత్తగూడెం రోడ్ ఓవర్ బ్రిడ్జి, డోర్నకల్ పాపటపల్లి రోడ్ అండర్ పాస్, మధిర – మోటమర్రి, ఎర్రుపాలెం – తొండలగోపవరం రోడ్ అండర్ పాస్ ల కోసం లోక్ సభలో పలుమార్లు ప్రస్తావించి, రైల్వే మంత్రితో మాట్లాడి, మంజూరుకు కృషి చేయడం జరిగిందని నామ తెలిపారు. జిల్లాలో అమృత్ భారత్ పథకం కింద ఖమ్మం, మధిర, ఎర్రుపాలెం, కొత్తగూడెం , మణుగూరు తదితర రైల్వే స్టేషన్ల పురోభివృద్ధికి కృషి చేసి, నిధులు మంజూరు చేయించి, మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం రైల్వే స్టేషన్ సర్వోతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు. భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్ కోసం నాడు పార్లమెంట్ లో మాట్లాడడం తో పాటు 125 లేఖలు రాయడం జరిగిందని నామ గుర్తు చేశారు.

## మారాయి గూడెం ను సందర్శించిన ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి జాతీయ బృందం

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 24 దుమ్ముగూడెం**

మారాయి గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నీ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి జాతీయ బృందం శనివారం సందర్శించింది ఈ సందర్భంగా మారాయి గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఎన్ క్యూ ఏ ఎస్ (జాతీయ నాణ్యత ప్రమాణాలను ) పరిశీలించారు రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకోవడంతో పాటు రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమానికి ముందు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి బృందం సభ్యులైన డాక్టర్ రాజేష్ అరోరా , డాక్టర్ ప్ర ల్హా ద్ అంబదాస్ గుంజల్ లతో పాటు డి ఐ ఓ డాక్టర్ బాలాజీ నాయక్, డి ఎం ఓ మరియ క్వాలిటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన డాక్టర్ పుల్లారెడ్డి, డిపిఓ శ్రీమతి దుర్గ హెచ్ ఓ నాగభూషణం వైద్య సిబ్బంది పాల్గొన్నారు